క్లుప్తంగా

నేడు 'వీరభద్రుడి సేవ'

కందనూలు: ఈనెల 4న జిల్లా కేంద్రంలో శివ స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించే వీరభద్రుడి సేవ కార్యక్రమాన్ని శివ దీక్ష స్వాములతో పాటు భక్తులు హాజరై విజయవంతం చేయాలని శివ దీక్ష గురు స్వామి విజయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరభద్రుడి సేవ, నంది కోళ్ల సేవలను స్థానిక మార్కెట్ శివాలయం నుంచి ఉదయం 9 గంటలకు ప్రారంభమై కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు ర్యాలీగా మధ్యాహ్నం ఒంటి గంటలకు ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు హాజరుకావాలని కోరారు.

రేపు సత్యనారాయణ స్వామి వ్రతాలు

కందనూలు: జిల్లా కేంద్రంలోని శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయంలో ఈనెల 5న ఆదివారం ఉదయం 11 గంటలకు భక్తులతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులకు స్వామివారికి నివేదించిన ప్రత్యేక తీర్థ ప్రసాదాలు పంపిణీ, వేద ఆశీర్వాదాలు ఉంటాయన్నారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే సామూహిక అన్న ప్రసాద పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9440981253ను సంప్రదించాలని కోరారు.

ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5 లక్షల ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని ప్రజాసంఘాల ఐక్యవైదిక నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు ఆర్ శ్రీనివాసులు, యాదయ్య, పాదిల రామయ్య, కొంపల్లి అశోక్, అంతటి కాశన్న, సత్యనారాయణ, సీపీఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళాతపస్వికి నివాళి



కొల్లాపూర్: సినీ దర్శకుడు, కళాతపస్వి డాక్టర్ కే.విశ్వనాథ్ మృతి చెందడంతో అభిమానులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. శుక్రవారం లక్ష్మీ సేవాసంస్థ నిర్వాహకులు కట్టా శ్రీనివాసులు అధ్యక్షతన సంతాప కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగు సినీరంగానికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన వారిలో విశ్వనాథ్ కూడా ఒకరన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మహిళా విభాగం కార్యదర్శి తిరుపతమ్మగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటమోని కృష్ణయ్యగౌడ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు ఆదిరాల అన్వేష్‌గౌడ్, నాయకులు లచ్చగౌడ్, ఆది వసంతకుమార్, కృష్ణయ్య, ఖలీల్, తూర్పు కుమారస్వామి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దహనం



కల్వకుర్తిరూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గించడాన్ని నిరసిస్తూ శుక్రవారం బడ్జెట్ ప్రతులను సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, మల్లయ్య, బాల్‌రెడ్డి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతర్

మన్ననూర్: సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం కేంద్ర ప్రభుత్వం ఖాతరు చేయకుండా విశ్రాంత ఉద్యోగులకు బడ్జెట్‌లో న్యాయం చేయలేదని జీసీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ అన్నారు. రాష్ట్రంలో నిర్వహణలో ఉన్న వివిధ కార్పొరేషన్లలో విధులు నిర్వహించి రిటైర్ అయిన ఉద్యోగులకు తక్కువగా పింఛన్ ఇవ్వడం శోచనీయమన్నారు. గతంలో ఢిల్లీలో ఎంపీ హేమమాలిని కలిసి వినతి పత్రం అందజేశామని అన్నారు. కార్పొరేషన్ విశ్రాంత ఉద్యోగులకు బడ్జెట్ నిరాశే మిగిల్చిందని అన్నారు.

పరామర్శ

కల్వకుర్తి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీకాంత్ కుటుంబాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించారు. ఈ మేరకు మృతుడి తండ్రి జమ్ములుకు ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ద్వార రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జనార్దన్‌రెడ్డి, షాహెద్, సైదులుగౌడ్, శ్రీనివాస్, వెంకటయ్య, దినేశ్ తదితరులు ఉన్నారు.

అట్టహాసంగా బండలాగుడు పోటీలు

తెలకపల్లి: మండల పరిధిలోని పెద్దపల్లిలో బుగ్గా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యురాలు కొకుంట్ల విజయలక్ష్మీ వెంకటయ్య గౌడ్ రైతు సంఘాల ఆధ్వర్యంలో అంతరాష్ట్ర న్యూ కాటగిరి విభాగం బండలాగుడు పోటీలను మాజీ మంత్రి కాంగ్రెస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి కుమారుడు నాగం శశిధర్‌రెడ్డి చేతుల మీదుగా ఈ పోటీలు ప్రారంభించారు. మొదటి బహుమతి కర్ణాటక రాష్ట్రం పాలకంపేటకు చెందిన ఖాజా ఉస్సేన్ ఎడ్లు రూ.50వేల బహుమతిని నాగం శశిధర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా యాదిరెడ్డిపల్లికి చెందిన అఖిలేష్‌రెడ్డి రెండవ బహుమతి గెలుపొందగా సురభి చంద్రశేఖర్‌రావు రూ.40వేల బహుమతి అందజేశారు. వనపర్తి జిల్లా పెద్దమారుకి చెందిన గోసాయి రమేశ్‌కు 3వ బహుమతి సురభి విమలేశ్‌రావు రూ.30వేల బహుమతి అందజేశారు. 4వ బహుమతి మహబూబ్‌నగర్ జిల్లా వెల్కిచర్లకి చెందిన మహానందిరెడ్డికి రూ.20వేల బహుమతిని భీరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి అందజేశారు. 5వ బహుమతి వనపర్తి జిల్లా గుమ్మడంకి చెందిన నర్సింహనాయుడు గెలుపొందగా పెద్దపల్లికి చెందిన కొకుంట్ల బాలస్వామి గౌడ్ రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య గౌడ్, బాలస్వామిగౌడ్, దేవాలయ చైర్మన్ భీరెడ్డి జదీశ్వర్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, శంకర్, పెరుమాళ్ల నర్సింహ, పర్వతాలు, గణేశ్, వెంకటస్వామి, కురుమూర్తి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీల్లో పాల్గొన్న ఎడ్లు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాగం శశిధర్ రెడ్డి

వ్యాధుల నివారణకు పశువైద్య శిబిరాలు



పాడి గేదెలకు టీకా వేస్తున్న పశువైద్యాధికారి రాజేష్

వెల్దండ: మండల పరిధిలోని గుండాలలో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ పాడిరైతులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు గర్భకోశవ్యాధి సమస్యలు వస్తాయని, సరైన సమయంలో మందులను వేయించాలన్నారు. అనంతరం 45పాడిఆవులకు, 20పాడి గేదెలకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మైసయ్య, సిబ్బంది నరేష్‌రెడ్డి, బాలయ్య, శ్రీను, సాయిబాబు పాల్గొన్నారు.

తాడూరు: సీజనల్‌గా మూగజీవాలలో వ్యాప్తి చెందే వ్యాధుల నివారణకోసం పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేశామని పశువైద్యాధికారి డా.రాజేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఇంద్రకల్‌లో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరంలో పశువులను పరీక్షించడంతోపాటు పాడి గేదెలకు దాణా ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గోపాల్, రైతులు పాల్గొన్నారు.

అల్పాహారానికి రూ. 20వేలు అందజేత



కందనూలు: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పాఠశాల విద్యార్థుల అల్పాహారానికి 1985లో చదివిన పూర్వ విద్యార్థులు రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు డి. కురుమయ్య మాట్లాడుతూ 200 మంది విద్యార్థులకు ఉదయం అందించే అల్పాహారాన్ని దాతలు, పూర్వ విద్యార్థుల సహకారంతో అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి క్లాస్మేట్ క్లబ్ సంఘ ప్రతినిధులు రాఘవేందర్, కందురి లక్ష్మణ్, వీరాచారి, ఉపాధ్యాయులు శేఖర్ బాబు, రవికుమార్, సత్యనారాయణ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

కల్వకుర్తిరూరల్: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విశ్వకర్మలకు మేలు చేసే విధంగా విశ్వకర్మ కౌశల్ సమ్మాన్‌పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని హర్షిస్తూ విశ్వకర్మ కల్వకుర్తి డివిజన్‌సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి రమేశ్‌చారి, యాదయ్య పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటానికి శుక్రవారం విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కృష్ణయ్యచారి, పాండురంగాచారి ఉన్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మురళి, కృష్ణమాచారి, నరేష్, శివశంకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

ఆర్థికసాయం

కోడేరు: మండలంలోని నాగులపల్లి తండాలో తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడంతో పిల్లలు అనాథలుగా మారడంతో మాజీ ఉపసర్పంచ్ భాస్కర్‌నాయక్ పిల్లలను పరామర్శించి రెండువేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రఘు, తండావాసులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్‌ఫేర్



కోడేరు: విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానాన్ని వెలికితీయడం కోసం సైన్స్‌ఫేర్ నిర్వహించినట్లు బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ లక్ష్మణ్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మైలారంలో మండల స్థాయి జీఆర్‌వై గ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ఫేర్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్య సాధన కోసం తమలోని నైపుణ్యం వెలికి తీయాలన్నారు. అనంతరం సైన్స్‌ఫేర్ నిర్వహించిన వారికి బహుమతులు ప్రదానం చేసి మెమెంటోలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుర్మయ్య, తిరుపాల్, మండల కోఆర్డినేటర్ విజయ, చంద్రయ్య, సర్పంచ్ మశన్న, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ఉప్పునుంతల: మండలంలోని జప్తీ సదగోడులో శ్రీ చెన్నకేశవ ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజలు నిర్వహించారు. ఆలయ గర్భగుడి నిర్మాణానికి కావాల్సిన సిమెంట్, ఇతర మెటీరియల్ తాను అందజేస్తానని బీజేపీ అచ్చంపేట నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ భీమా తన విరాళాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనునాయక్, సహదేవ్, రవితేజ, రేణయ్య, జగన్, మనోహర్, స్థల దాత వెంకటయ్య, పుల్లయ్య, అశోక్, నర్సింహ, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న గ్రామస్తులు

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



క్రీడా దుస్తులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఎల్లయ్య గౌడ్

కల్వకుర్తిరూరల్: మండలంలోని పంజుగులలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేశ్ సమకూర్చిన క్రీడా దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ మేరకు 136 మంది విద్యార్థులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వార ఎన్నో సేవా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎల్లయ్యగౌడ్, జాగృతి విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ గణేశ్, శశికుమార్‌గౌడ్, దివాకర్ గౌడ్ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని వినతి

వెల్దండ: మండల పరిధిలోని చెర్కూర్ గ్రామ శివారులో కెఎల్‌ఐ కాల్వలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించాలని కోరుతూ శుక్రవారం రైతులు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములు కోల్పోయి ఏళ్లు గడుస్తున్న నేటికి పరిహారం అందలేదన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేవిధంగా చూస్తామని ఎమ్మెల్సీ రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, సురేందర్ రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

అమ్రాబాద్: ఈనెల 7వ తేదిన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, అచ్చంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చందునాయక్, కార్యదర్శి ప్రకాష్, జర్నలిస్టులు, అధ్యాపకులు ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ సుధారాణి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజాసేవలో భాగమని, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.



ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ సుధారాణి, జర్నలిస్టులు

పాఠశాలకు గ్రీజర్ అందజేత



కల్వకుర్తి: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కోరారు. శుక్రవారం పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో దాతలు ముక్రం ఖాన్ సోదరులు అందించిన రూ.25వేల గ్రీజర్‌ను పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన దాతలను అభినందించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహెద్, పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాసంగి పంటల్లో సస్యరక్షణ చర్యలు



అవగాహన కల్పిస్తున్న ఏఓ నాగార్జునరెడ్డి

లింగాల: యాసంగిలో సాగు చేసిన పంటల విషయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో యాసంగి పంటల సాగు, సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. యాసంగిలో వరితో పాటు వేరుశనగ, మొక్కజొన్న, ఆముదం, ఇతర ఆరుతడి పంటలను సాగు చేస్తుంటారని తెలిపారు. మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఆశించి నష్టం కలిగిస్తుందని తెలిపారు. పురుగు ఉధృతిని గమనించడానికి ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలని, పురుగును గమనించిన వెంటనే క్లోరాంట్రానిలిప్రోల్ మందును 0.4 మి.లీ లేదా ఇమామెక్టిన్ టెంజోయేట్ 0.4 లేదా స్పైనటోరియం 1 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి మొక్క సుడిలో పిచికారీ చేసుకోవాలని ఏఓ తెలిపారు. ఆముదం పంటకు రసం పీల్చే పురుగు ఆశిస్తుందని దీని నివారణకు ప్రొపెనోపాస్‌ను 2 మి.లీ లేదా ఎసిటమిప్రిడ్ 0.2 గ్రా లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. నువ్వుల పంటను ఫిబ్రవరి మొదటి పక్షం వరకు విత్తుకోవచ్చని ఏఓ రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రతిమ, రైతులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

కల్వకుర్తిరూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని బీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు కేవలం 2వేల కోట్ల బడ్జెట్ కేటాయించడం తీవ్ర అన్యాయమని అన్నారు. సమావేశంలో రాము, మల్లేశ్‌గౌడ్, అంజయ్య గౌడ్, మధుకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటి వెలుగు'

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఐతోల్‌లో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. తాడూరు, ఐతోల్ గ్రామాలలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా సంతోష్‌అభిరాం అంధత్వ నివారణకోసం ప్రభుత్వం చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు.

ఉప్పునుంతల: కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని కంటి వెలుగు వైద్యాధికారి జాన్సన్ సూచించారు. శుక్రవారం మండలంలోని దాసర్లపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 149 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 33 మందికి కంటి అద్దాలు అవసరమని, 8 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించినట్లు వైద్యాధికారి తెలిపారు.



అద్దాలు అందజేస్తున్న గోవర్దన్

కల్వకుర్తిరూరల్: మండలంలోని వేపూరులో కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో కంటి పరిక్షలు చేసుకున్న వారికి వైస్ ఎంపీపీ గోవర్దన్ అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయభాస్కర్, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జటప్రోల్‌ను మండలం చేయాలి

కొల్లాపూర్: జటప్రోల్ గ్రామాన్ని మండలంగా చేయాలని కోరుతూ జటప్రోల్, గోప్లాపూర్, సింగోరం గ్రామాల నాయకులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం ఆర్డీఓ హనుమనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎస్‌కే.ఖాజా, శ్రీనివాసరెడ్డి, నాయకులు ఈశ్వర్, నూర్‌బాషా, బంగారు రాము ,అన్వర్, నాగయ్య, ఆబిద్, ఎస్.శ్రీను, దర్గస్వామి, అంజి పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: పెంట్లవెల్లి మండలంలోని జటప్రోల్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని జటప్రోల్, గోపులాపురం, సింగవరం గ్రామాల సర్పంచ్‌లు ఆర్‌డీఓ హనుమానాయక్‌ను అన్ని గ్రామాల తీర్మాణాల ద్వార వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎస్‌కె ఖాజా, శ్రీనివాస్‌రెడ్డి, ఈశ్వర్, నాయకులు నూర్‌పాషా, రాము, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణం



కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తిరూరల్: మండలంలోని రఘుపతిపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రామగిరి దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు భరత్ ప్రసాద్‌లు కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మనోహరచెన్నకేశవులు, వైస్ ఎంపీపీ గోవర్ధన్, మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌గౌడ్, ఆలయ చైర్మన్ రామస్వామి, సర్పంచ్ రేణుకాబాలస్వామి, మనోహర్‌రెడ్డి, బక్కయ్య, అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

ఉప్పునుంతల: హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే లక్ష్యం నెరవేరుతుందని ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు సూచించారు. శుక్రవారం మండలంలోని సూర్యతండా, వెల్టూర్, ఈరట్వానిపల్లి, గువ్వలోనిపల్లి, పెనిమిళ్ల గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. ఎంపీఓ నారాయణ, ఈజీఎస్ ఏపీఓ సుదర్శన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



పల్లె ప్రకృతి వనంలో చెట్ల ఎదుగుదలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు

ఉపాధ్యాయుల అప్పీళ్లను సమగ్రంగా పరిష్కరించాలి

కందనూలు: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా నిర్వహించిన వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినప్పటికీ చాలా మంది ఉపాధ్యాయులు సీనియారిటీలో పొరపాట్లు తదితర సమస్యలు పరిష్కరించాలని చేసుకున్న అప్పీళ్లను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కృష్ణ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సర్టిఫికెట్స్, వెరిఫికేషన్ కౌంటర్ల పరిశీలన చేసిన డీఈఓ గోవిందరాజులును కలిసి మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌శర్మ, రమాదేవి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పూర్వ అధ్యక్షుడు వహీద్ ఖాన్ జిల్లా కార్యదర్శులు రాంచంద్రు, లలితాబాయి, శంకర్, లక్ష్మణ్, చందూ నాయక్, బాల్‌రాజు, లింగమయ్య, శ్యామలయ్య, ఎల్లయ్య, నారాయణ, శ్రీరాం తదితరులు ఉన్నారు.



డీఈఓను కలిసిన యూటీఎఫ్ నాయకులు

ఆలయ ప్రాంగణంలో వైద్యశిబిరం

అమ్రాబాద్ మండలం మాచారంలో గత మూడు రోజులుగా ఆలయం, విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గ్రామస్తుల కోసం అపోలో ఆస్పత్రి హైద్రాబాద్ వారి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 140 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దిరాజు, ఉప సర్పంచ్ ఆనంద్, ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు రేణయ్య, నీరంజన్, రాజలింగం, గురువయ్య, చంద్రయ్య, కృష్ణయ్య మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉపాధి పనులపై అవగాహన

తాడూరు: ఉపాధి హామీ పనులపై అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ యాదమ్మ అన్నారు. శుక్రవారం చెన్నకేశవ ఆలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది పనులపై అవగాహన కల్పించి అందరికీ పని కల్పించాలన్నారు. కూలీల సంఖ్యను పెంచే విధంగా చర్యలు చేపట్టి కూలీలకు డబ్బుల త్వరితగతిన అందేలా చూడాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్ జాబ్‌కార్డుల వివరాలను తెలియజేశారు. సమావేశంలో వార్డు సభ్యులు, ఉపాదిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులను వివరిస్తున్న సర్పంచ్ యాదమ్మ

ప్రతి మొక్కను సంరక్షించాలి



తిరుమలాపూర్‌లో మొక్కలకు నీటిని అందిస్తున్న ఎంపీడీఓ గంగామోహన్

తాడూరు: హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీఓ గంగామోహన్ కోరారు. శుక్రవారం వాటరింగ్‌డే సందర్భంగా మండలంలోని చర్లతిరుమలానురంలో రోడ్డు పక్కల నాటిన మొక్కలకు నీటిని అందించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ కార్యదర్శి చైతన్య, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి, గ్రామపంచాయతీ సిబ్బందికి మొక్కలను సంరక్షించే బాధ్యతను మరిచిపోవద్దన్నారు. జూన్ చివరినాటికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు

వెల్దండ: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మోహన్‌లాల్ పేర్కొన్నారు. శుక్రవారం వాటరింగ్‌డే సందర్భంగా ఆయా గ్రామాల్లో హరితహారంలో నాటిన మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీరందించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.